**జస్జీత్ సింగ్**

వైస్ అడ్మిరల్ సంజయ్ జస్జీత్ సింగ్ వెస్టర్న్ నేవల్ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్‌గా జనవరి 3న బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నావికాదళానికి వైస్ చీఫ్‌గా విధులు నిర్వర్తించారు. సంజయ్ పుణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. 1986లో భారత నావికాదళ ఎగ్జిక్యూటివ్ బ్రాంచిలో నియమితులయ్యారు. భారత నావికాదళ కమాండ్ లెవల్ ఫార్మేషన్లు మూడింటిలో వెస్టర్న్ నేవల్ కమాండ్ ఒకటి.

# రైతుకు ప్రోత్సాహకాలు.. వ్యవసాయ రంగ పథకాలు




### 1) సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం (ఐఏడీపీ)

- దీన్ని 1960-61లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.

**ముఖ్యాంశాలు:** ఫోర్డ్ ఫౌండేషన్ సలహాతో దేశంలో నూతన వ్యవసాయ సాగు పద్ధతులను ప్రవేశ పెట్టడానికి దీన్ని ప్యాకేజీ పథకంగా ఏర్పాటు చేశారు.

- దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాల నుంచి ఏడు జిల్లాలను ఎంపిక చేసి, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగును విస్తరించారు.

**వరి**

- పశ్చిమ గోదావరి (ఏపీ)
- షాబాద్ (బీహార్)
- రాయ్‌పూర్ (ఛత్తీస్‌గఢ్)
- తంజావూరు (తమిళనాడు)

**గోధుమ**

- లూథియానా (పంజాబ్)
- అలీగఢ్ (ఉత్తరప్రదేశ్)

**జొన్న**

- పాలి (రాజస్థాన్)
- ఐఏడీపీని అమలు చేయడం వల్ల వరి 20 నుంచి 30 శాతం, గోధుమ 50 శాతం, జొన్న 50 శాతం దిగుబడులు పెరిగాయి.

### 2) సాంద్ర వ్యవసాయ ప్రాంత కార్యక్రమం (ఐఏఏపీ)

- దీన్ని 1964-65లో ప్రారంభించారు.

**ముఖ్యాంశాలు:** ఐఏడీపీ విజయవంతం కావడంతో దీన్ని దేశంలోని 14 జిల్లాలకు విస్తరిస్తూ ఐఏఏపీగా మార్చారు.

- ఈ పథకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఏడు జిల్లాలను గుర్తించారు.

1) తూర్పు గోదావరి 2) పశ్చిమ గోదావరి
3) కృష్ణా 4) గుంటూరు
5) కరీంనగర్ 6) మహబూబ్‌నగర్
7) వరంగల్

### 3) హరిత విప్లవం

- దీన్ని 1966లో ప్రవేశ పెట్టారు.

**ముఖ్యాంశాలు:** మూడో పంచవర్ష ప్రణాళికలో 'ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించాలి' అనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు.

- అమెరికా నుంచి పీఎల్-480, ఇతర దేశాల నుంచి పీఎల్-644 కింద ఆహార ధాన్యాలను దిగుమతి చేసేవారు.
- మూడో పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను సాధించడానికి పైలట్ ప్రాజెక్టుగా ప్రవేశ పెట్టిన ఐఏడీపీ, ఐఏఏపీ విజయవంతం కావడంతో నూతన వ్యవసాయ సాగు పద్ధతులను ఇతర ప్రాంతాలకు, ఇతర పంటలకు కూడా విస్తరించాలనే లక్ష్యంతో ఎంఎస్ స్వామినాథన్ కృషి ఫలితంగా 1966లో హరిత విప్లవం ప్రవేశ పెట్టారు.
- 1968లో జర్మనీలో జరిగిన 'అంతర్జాతీయ అభివృద్ధి' సదస్సులో విలియం ఎస్ గాడ్ తొలిసారిగా గ్రీన్ రెవల్యూషన్ (హరిత విప్లవం) పదాన్ని ఉపయోగించారు.
- ప్రపంచ వ్యాప్తంగా హరిత విప్లవాన్ని మొదటగా ప్రవేశ పెట్టిన సంస్థ 'రాక్ ఫెల్లర్'. దీన్ని కనుగొని కృషి చేసిన వ్యక్తి నార్మన్ బోర్లాగ్ (యూఎస్ఏ). 1951-56 మధ్య కాలంలో దీన్ని మెక్సికోలో మొదటగా ప్రవేశ పెట్టారు.
- భారతదేశ వ్యాప్తంగా హరిత విప్లవాన్ని ప్రవేశ పెట్టిన సంస్థ భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్, న్యూఢిల్లీ).
- హరిత విప్లవాన్ని పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఇతర నీటిపారుదల సౌకర్యాలుగల ప్రాంతాల్లో ప్రవేశ పెట్టారు.
- హరిత విప్లవంలో భాగంగా అధిక దిగుబడి ఇచ్చే వంగడాలు (హెచ్‌వైవీఎస్- హై యీల్డింగ్ వెరైటీస్) లేదా హైబ్రిడ్ విత్తనాలు ప్రవేశ పెట్టారు.

### 4) రెండో హరిత విప్లవం (ఆర్గానిక్ ఫామింగ్)

- దీన్ని 2006, మే 26న ప్రవేశ పెట్టారు.
- మొదటి హరిత విప్లవం వల్ల కలిగిన దుష్ఫలితాలను 1997లో గుర్తించిన ప్రభుత్వం 2001లో రెండో హరిత విప్లవం ప్రకటించినప్పటికీ అమల్లోకి రాలేదు.
- 2006, మే 26న సేంద్రియ వ్యవసాయం పద్ధతులకు అధిక ప్రాధాన్యం ఇస్తూ రెండో హరిత విప్లవాన్ని ప్రారంభించారు.
- సేంద్రియ వ్యవసాయ పద్ధతి అనే పదాన్ని తొలిసారిగా ఉపయోగించింది ఆల్బర్ట్ హోవర్డ్.
- దీన్ని అమలు చేయడానికి కింది పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించారు.



### 5) రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై)

- ఈ పథకాన్ని 2007, మే 29న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2007, ఆగస్టు 10న అమల్లోకి తెచ్చింది.
- 11, 12 ప్రణాళికల కాలంలో వ్యవసాయ రంగ సగటు సాలీన వృద్ధి రేటు 4 శాతం సాధించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారు.
- 11వ ప్రణాళికలో రూ.25,000 కోట్లు ఖర్చు చేశారు. అలాగే 12వ ప్రణాళికలో రూ.63,246 కోట్లు ఖర్చు చేశారు. ఈ పథకం ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తాయి. ఈశాన్య రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో ఖర్చు చేస్తారు.
- ఈ పథకం లక్ష్యాలుగా వ్యవసాయ రంగ వృద్ధి రేటు 5 నుంచి 6 శాతం సాధించాలి. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయాలి. దీని ద్వారా పప్పుధాన్యాల ఉత్పత్తి పెంచాలని నిర్ణయించారు.

### 6) ప్రధానమంత్రి కృషి సించయి యోజన (పీఎంకేఎస్‌వై)

- ఈ పథకాన్ని 2015, జూలై 1న ప్రారంభించారు.

**లక్ష్యాలు:** 1) దీని ఉద్దేశం క్షేత్ర స్థాయిలో సేద్యపు పెట్టుబడులు ఆకర్షించడం, నీటి వృథా తగ్గించి సేద్య పరిమాణం పెంచడం
2) మున్సిపాలిటీల్లోని మురుగు నీటిని వృథా చేయకుండా సేద్యానికి ఉపయోగపడే పద్ధతులను అనుసరించడం
3) నీటి పారుదల రంగంలో ప్రైవేట్ పెట్టుబడుల ఆకర్షణ
4) సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి చుక్క నీటితో ఎక్కువ పంట పండించడం
5) వర్షం నీటి సంరక్షణ, చెరువులు, చిన్న చెక్‌డ్యామ్‌లు, కాంటూరు గట్ల నిర్మాణం, సూక్ష్మనీటి పారుదల (స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం, రెయిన్ గన్స్ అందించడం.

- ఈ పథకం కింద 2015 నుంచి 2019 మధ్యలో రూ.50,000 కోట్లతో దేశ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 99 మధ్యతరహా, భారీ నీటిపారుదల ప్రాజెక్టులను అభివృద్ధి పరుస్తారు. దీంతో పాటు సూక్ష్మ నీటి పారుదల ప్రాజెక్టులు అభివృద్ధి పరుస్తారు.
- 'పర్ డ్రాప్ - మోర్ డ్రాప్', 'హర్ ఖేత్ కో' వంటి కార్యక్రమాలు దీని కింద అమలు చేశారు.
- ఈ పథకాన్ని అమలు చేస్తున్న శాఖలు, కేంద్ర వ్యవసాయ శాఖ, కేంద్ర నీటిపారుదల శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ.

### 7) భూసార కార్డుల పంపిణీ

- ఈ పథకాన్ని 2015, ఫిబ్రవరి 17న ప్రారంభించారు.

**ముఖ్యాంశాలు:**

1) నిధుల ఖర్చు 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. ఈశాన్య రాష్ట్రాలు మాత్రమే 90:10 నిష్పత్తిలో భరిస్తాయి.
2) ఈ పథకాన్ని రెండు దశల్లో అమలు చేశారు.
ఎ. మొదటి దశ 2015 నుంచి 2017 మధ్య
బి. రెండో దశ 2017 నుంచి 2019 మధ్య. ఈ దశలో 11.74 కోట్ల భూసార కార్డులు మంజూరు చేశారు.
3) ఈ పథకం కింద 12 కోట్ల కమతాల్లో, 10 కోట్ల భూసార కార్డులను రైతులకు పంపిణీ చేసి పంట పొలాలను పరిశోధన ప్రయోగశాలతో అనుసంధానం చేశారు.
4) 12 అంశాల ఆధారంగా భూమి స్వభావం నిర్ణయించి, ఏ పంటలు వేయాలో, ఏ ఎరువులు వాడాలి వంటి వాటికి సంబంధించిన సమగ్ర సమాచారం రైతులకు కార్డు రూపంలో అందించారు.

### 8) పరంపరాగత కృషి వికాస్ యోజన

- దీన్ని 2015, ఏప్రిల్‌లో ప్రవేశ పెట్టారు.

**ముఖ్యాంశాలు:** 1) దేశ వ్యాప్తంగా 5 లక్షల హెక్టార్ల భూమిలో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయాన్ని సాగు చేయాలనే లక్ష్యంతో ప్రారంభించారు.
2) దీని కోసం దేశ వ్యాప్తంగా 10,000 క్లస్టర్లను 5 లక్షల హెక్టార్ల భూమిలో ఏర్పాటు చేశారు.
3) ప్రతి క్లస్టర్‌కు కనీసం 50 హెక్టార్ల భూమి, 50 మంది రైతులు ఉండేలా చూస్తారు.
4) క్లస్టర్‌లో భాగమైన ప్రతి హెక్టార్‌కు..
ఎ. 2015-18 మధ్యలో రూ.20 వేలు అందించారు.
బి. 2018 నుంచి రూ.47 వేలు అందించారు.
సి. 2020 నుంచి రూ.50 వేలు అందిస్తున్నారు.

### జీరో బడ్జెట్ నేచురల్ ఫామింగ్ (జడ్‌బీఎన్‌ఎఫ్)

- సుభాష్ పాలేకర్ ప్రతిపాదించిన కింది నాలుగు సూత్రాల ఆధారంగా సేంద్రియ వ్యవసాయ సాగు పద్ధతుల్లో ఒకటైన 'జీరో బడ్జెట్ నేచురల్ ఫామింగ్' విధానాన్ని అమలు చేస్తున్నారు.

1) బీజామృతం- భూసారాన్ని కాపాడటం
2) జీవామృతం- మొక్కలను కాపాడటం
3) ఆచ్ఛాదన- పర్యావరణాన్ని కాపాడటం
4) వాపస- మానవుని ఆరోగ్యాన్ని కాపాడటం

- జడ్‌బీఎన్‌ఎఫ్‌ను అమలు చేస్తున్న రాష్ట్రాలు- హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్

9) కిసాన్ ఊర్జా సురక్ష ఎవం ఉత్థాన్ మహాభియాన్ (కేయూఎస్‌యూఎం)

- ఈ పథకాన్ని 2018-19 బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. పది సంవత్సరాల్లో రూ.48 వేల కోట్లు ఖర్చు చేసి కింది లక్ష్యాలను సాధించాలి.

1) నిరుపయోగంగా ఉన్న వ్యవసాయ భూమిలో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి పది వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలి.
2) రూ.22 వేల కోట్లతో 1.75 లక్షల సోలార్ పంపు సెట్లను రైతులకు అందించాలి.
3) రూ.15,750 కోట్లతో గ్రిడ్ విధానంలో అనుసంధానం చేసిన సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేయాలి.
4) ఒక్క సోలార్ పవర్ సామర్థ్యం 2 మెగావాట్లు.



- ఈ పథకానికయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్రం, రైతులు 60:30:10 నిష్పత్తిలో భరించాలి.

10) ప్రధాన మంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్ (పీఎం ఆశ)

- దీన్ని కేంద్ర ప్రభుత్వం 2018-19 బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించగా, 2018, సెప్టెంబర్ 12న ప్రారంభించారు.

**ముఖ్యాంశాలు:** ఈ పథకం కింద రూ.16,500 కోట్లు ఖర్చు చేసి కింది 3 భాగాలను అమలు చేశారు.

1) ప్రైస్ సపోర్ట్ స్కీమ్ (పీఎస్ఎస్): ఈ పథకం ద్వారా కనీస మద్దతు ధర వద్ద రైతు ధాన్యం అమ్మినప్పుడు మూడు రోజుల్లో అతడికి చెల్లింపులు అందేలా చూస్తారు.
2) ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీమ్ (పీడీపీఎస్): ప్రకటించిన మద్దతు ధరకు, రైతు వాస్తవానికి అందిన ధరకు మధ్యగల వ్యత్యాసాన్ని రైతుకు చెల్లించడం కోసం దీన్ని ఏర్పాటు చేశారు.
3) ప్రైవేట్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ స్టాకిస్ట్ స్కీమ్ (పీపీఎస్ఎస్): ప్రైవేట్ రంగంలో ధాన్యం సేకరణను ప్రోత్సహించడానికి దీన్ని తీసుకువచ్చారు.

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఏకేఎస్ ఐఏఎస్ ఇన్‌స్టిట్యూట్
అశోక్‌నగర్, హైదరాబాద్
9966330068